# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 8 డిసెంబర్ 2023





## కంటైనర్ లారీ ఢీకొని బాలుడి మృతి

- గృహప్రవేశం రోజున విషాదం.
- గజ్వేల్ రహదారిపై రాస్తారోఖో.



వివరాలు 4లో

## అమీన్‌పూర్లో అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





వివరాలు 5లో

## ఎన్నికల నిర్వహణ ఒక వివరాలను ఈసీకి అందించిన జిల్లా కలెక్టర్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2023 , ఎన్నికల అనంతరం ఈసీఐ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల , ఎన్నికల సరళి, స్క్రూటినీ ,ఓటింగ్ , ఫలితాల సరళి యొక్క వివరాలను ఈసీఐ కి జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలియజేశారు. అనంతరం మెదక్ ,నర్సాపూర్ , ఆర్ డి ఓ లు తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారమ్ 6 ద్వారా నమోదుచేసుకున్న వారి ఓటును బి ఎల్ ఓ లు , బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని అధికారులను ఆదేశించారు . ఆబ్సెంట్ ఓటర్లు , చిరునామామార్పు చేసుకునే ఓటర్లు , డెత్ ఓటర్ల వివరాలు ఏ ఎస్ డి నమోదు చేయాలని సూచించారు , డబుల్ ఓటర్ల నమోదులు తీసివేయాలని ఆదేశించారు . భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01,జనవరి,2024 నాటికి ,18 సం: రాలు నిండిన యువతి యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 06 ,జనవరి, 2024,న ముసాయిదా జాబితా ప్రకటన ,08, ఫిబ్రవరి, 2024 న, తుది ఓటరుజాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు . ఇండెక్స్ కార్డ్ నీ సరైన నమూనాలో తయారు చేయాలన్నారు.18 ఏళ్ళు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా ,అవగాహన కలిగిస్తూ ప్రోత్సహించాలని కోరారు ,ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతులెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారీగా ఫామ్ 6, ను త్వరిత గతిన ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ , బి ఎల్ ఓ ల సూపర్వైజర్ లకు ఆదేశించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదు పై విస్తృత అవగాహన కల్పించాలన్నార ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,మెదక్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఖేడ్ అభివృద్ధి... బిఆర్ఎస్‌తోనే సాధ్యం



### గ్యాస్ సిలిండర్ రూపాయలు 400 లకే మహారెడ్డి భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ ఖానాపూర్-బి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి కి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా గ్రామంలోకి ఘన స్వాగతం పలికిన మహిళలు గ్రామ ప్రజలు అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధి ఈ 7 ఏళ్లలో చేసుకున్నాం మరింత అభివృద్ధి మునుముందు చేసుకుందాం అంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిలు గ్రామ వార్డు సభ్యులు కుమ్మరి రాములు గ్రామ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి నాయికోటి వెంకటి చాకలి సంగయ్య నాయికోటి వినోద కుమ్మరి పెంటయ్య చాకలి విఠల్ గోపాల్ గౌడ్ విజయ లక్ష్మి బాబ్యా నాయక్ తదితరులు మండల నాయకులు గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలం నాగాపూర్ మరియు తండా సర్పంచ్ షంషిక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి తన అనుచరులతో 200 మంది జగన్నాథ్పూర్ గ్రామ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పటేల్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు అలాగే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపి సురేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి భారీ ఎత్తున్న 200 గ్రామం తండా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాథోడ్ మండల మాజీ అధ్యక్షులు జీవుల నాయక్ సర్దార్ కిషన్ నాయక్ అమృత్ తదితరులు పాల్గొన్నారు

